23వ రోజు - సమాధానము వైపు సాగే ధైర్యవంతమైన ప్రయాణం

మత్తయి 18:15-20

కంఠస్థ వాక్యం - మత్తయి 18:15

"నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి."

1. వెళ్ళండి - ఆ వ్యక్తితోనే మాట్లాడండి, వారి గురించి ఇతరులతో కాదు

⇒ మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి - మత్తయి 18:15

⇒ నా జీవితంలో నేను తప్పించుకుంటూ వస్తున్న ఏదైనా విభేదం లేదా అపార్థం ఉందా?

⇒ నేను వారితో వ్యక్తితో నేను నేరుగా మాట్లాడానా, లేక వారి గురించి ఇతరులతో ఎక్కువగా మాట్లాడానా?

⇒ నేను వారితో మాట్లాడే ముందు, నా హృదయంలో దేవుడు ఏ విషయాన్ని మార్చాలి? (కోపం? గర్వం? భయం? బాధ? నేనే కరెక్ట్ అని నిరూపించుకోవాలనే ఉద్దేశం?

⇒ నేను వారితో మాట్లాడాల్సి వస్తే, వినయంతో సంభాషణను ఎలా ప్రారంభించగలను?

2. వెదకండి - గెలుపును కాదు, పునరుద్ధరణను వెదకండి

⇒ అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. - మత్తయి 18:15

⇒ ఈ సంభాషణ ద్వారా నేను నిజాయితీగా ఏమి కోరుకుంటున్నాను? (నేను పునరుద్ధరణను కోరుకుంటున్నానా, లేక ప్రధానంగా క్షమాపణ, అంగీకారం లేదా నేనే కరెక్ట్ అని నిరూపించుకోవడం కోరుకుంటున్నానా?)

⇒ ఈ పరిస్థితిలో నేను కూడా బాధ్యత వహించాల్సిన అంశం ఏదైనా ఉందా?

⇒ వారి మాటలు నాకు అసౌకర్యంగా అనిపించినా, వారి వైపు కథను వినడానికి నేను సిద్ధంగా ఉన్నానా?

⇒ ఈ పరిస్థితిలో పునరుద్ధరణ ఎలా ఉంటుంది? (సమాధానమా? పరస్పర అవగాహనా? క్షమాపణా? క్షమించడమా? మళ్లీ నమ్మకం ఏర్పడడమా? ఆరోగ్యకరమైన హద్దులా?)

⇒ **సంభాషణకు ముందు నా ప్రార్థన:** "ప్రభువా, వాదనలో గెలవడం కంటే, అవతలి వ్యక్తిని గెలుచుకోవడంపై నేను ఎక్కువ శ్రద్ధ పెట్టేలా నాకు సహాయం చేయండి."

3. సహాయం తీసుకోండి – జ్ఞానముతో కూడిన ఇతరుల సహాయాన్ని తీసుకురండి

⇒ అతడు విననియెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంటబెట్టుకొని అతనియొద్దకు పొమ్ము. – మత్తయి 18:16

⇒ ఈ విషయాన్ని ఒక్కడినే, బైబిలు బోధించిన విధంగా పరిష్కరించడానికి నేను నిజంగా ప్రయత్నించానా?

⇒ సత్యం, సమాధానం, బాధ్యత వైపు మమ్మల్ని నడిపించగల పరిపక్వమైన, నమ్మదగిన వ్యక్తి ఎవరు? (ఎవరి సహాయం నేను కోరాలి?)

⇒ నేను కేవలం నాతో ఏకీభవించే వ్యక్తి కోసం చూస్తున్నానా, లేదా ఇరుపక్షాలు స్పష్టంగా చూడటానికి సహాయపడే వ్యక్తి కోసం చూస్తున్నానా?

⇒ **గుర్తుంచుకోండి:** జ్ఞానవంతుల సహాయం గందరగోళం, కోపం, చాడీలను పెంచకూడదు; స్పష్టత, సత్యం, సమాధానాన్ని పెంచాలి.

గుర్తుంచుకోవాల్సిన మూడు విషయాలు

1. వెళ్ళండి – ఆ వ్యక్తితోనే మాట్లాడండి, వారి గురించి ఇతరులతో కాదు

2. వెదకండి – గెలుపును కాదు, పునరుద్ధరణను వెదకండి

3. సహాయం తీసుకోండి – జ్ఞానముతో కూడిన ఇతరుల సహాయాన్ని తీసుకురండి